ESTD : 1999


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి ఖమ్మం జిల్లా

సోమవారం 28 సెప్టెంబర్ 2026 | పేజీలు : 10



## 10 సంవత్సరాలుగా పోరాడిన ప్రజలకు న్యాయం చేయండి

● ప్రభుత్వానికి సిపిఎం విజ్ఞప్తి



2 లో..

పాల్వంచ, ప్రతినిధి సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర): పాల్వంచ పట్టణ పరిధి లో ని నవభారత్ గాంధీనగర్ ఏరియాలో 2017 నుండి ఇప్పటివరకు ఇంటి స్థలం కోసం దశలవారీగా పోరాటంలో పాల్గొన్న నిరుపేదలకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు సిపిఎం పార్టీ టౌన్ కార్యదర్శి పీ, తులసీరామ్ విజ్ఞప్తి చేశారు. పార్టీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యురాలు కే సత్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత వారం

## గ్రామ పంచాయతీల ప్రణాళికలపై అవగాహన సదస్సు

◆ ఎంపీడీవో సంకీర్త్



పినపాక, సెప్టెంబర్27(విజన్ ఆంధ్ర): బయ్యారం క్రాస్ రోడ్ నందు గల జివిఆర్ ఫంక్షన్ హాల్ నందు నేడు మధ్యాహ్నం రెండు గంటల నుంచి పినపాక, కరకగూడెం, మణుగూరు, అశ్వాపురం మండలాల అధికారులు ప్రజాప్రతినిధులకు వికసిత గ్రామ పంచాయతీ ప్రణాళికల రూపకల్పనల భాగంగా అవగాహన సదస్సును నిర్వహించడం జరుగుతుందని పినపాక ఎంపీడీవో కార్యాలయం నుంచి పత్రికా ప్రకటన వెలువడింది. ఈ అవగాహన సదస్సులో సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు , ఎంపీడీవోలు, ఎంపీవోలు ,ఉపాధి హామీ పథక సిబ్బందికి శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్థాయిలో సమగ్ర అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన,ఉపాధి హామీ పథకం సంస్కరణలు, ఉపాధి హామీ పథకం మార్గదర్శకాలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజాప్రతినిధులు , అధికారులు నిర్ణీత సమయానికి శిక్షణా కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని సూచించారు.

# చింతకాని మండలంలో ఉపముఖ్యమంత్రి భట్టి సుడిగాలి పర్యటన

- ◆ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు
- ◆ ఒకే పర్యటనలో వరుస అభివృద్ధి పనులకు శ్రీకారం
- ◆ నల్లచెరువు పర్యాటక వసతులకు ప్రత్యేక ప్రాధాన్యం
- ◆ రోడ్ల నిర్మాణానికి భారీగా నిధుల కేటాయింపు
- ◆ గ్రామీణ ప్రాంతాల రవాణా సౌకర్యాలకు పెద్దపీట



చింతకాని సెప్టెంబర్ 27 విజన్ ఆంధ్ర. డప్పుల చప్పుళ్ల మహిళల కోలాటాల నడుమ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం లభించింది మహిళలు కోలాటాలు వేస్తూ ఉత్సాహంగా స్వాగతం పలకగా స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో భట్టి విక్రమార్క ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌లతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించి వరుస అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు నల్లచెరువు వద్ద రూ 7 కోట్ల 90 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పర్యాటక వసతుల కల్పన పనులకు శంకుస్థాపన చేశారు పందిళ్లపల్లి నుంచి అనంతసాగర్ మీదుగా చింతకాని జడ్పీ రోడ్డు వరకు రూ 4 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు జగన్నాథపురంలో ఖమ్మం బోనకల్ ఆర్

# ఉద్యోగాల భర్తీపై యువత గళం

## ● జాబ్ క్యాలెండర్ కోసం డివైఎఫ్ఐ డిమాండ్

చింతకాని సెప్టెంబర్ 27 విజన్ ఆంధ్ర. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు విమర్శించారు చింతకాని మండల డివైఎఫ్ఐ 21వ మహాసభలో ఆయన మాట్లాడుతూ భగత్‌సింగ్ చేగువేరా స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు అర్హులైన ఓటర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారంటూ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్‌కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు మండల కార్యదర్శి గడ్డం విజయ్ గత మూడేళ్ల కార్యక్రమాల నివేదికను ప్రవేశపెట్టారు డ్రగ్స్ బెట్టింగ్ యాప్స్ ఆన్‌లైన్ గేమ్‌లకు వ్యతిరేకంగా సైకిల్ యాత్ర నిర్వహించినట్లు తెలిపారు యువత ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని డివైఎఫ్ఐని బలోపేతం చేయాలని మాజీ నాయకుడు రౌత్ అప్పారావు కోరారు నూతన అధ్యక్ష కార్యదర్శులుగా జల్లి గోపాలరావు నకనబోయిన అజయ్ గోపి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు కార్యక్రమంలో భయ్యా బాలాజీ వేల్పుల నరేష్ బాబి నాగరాజు మరికంటిరవి పాల్గొన్నారు.



## పాల్వంచ మార్కెట్‌లో తూనికలు, కొలతల శాఖ తనిఖీలు

◆ అధికారి కె. సుభాష్ ఆధ్వర్యంలో తనిఖీలు



పాల్వంచ ప్రతినిధి సెప్టెంబర్ 27(విజన్ ఆంధ్ర) నిబంధనలు పాటించని వ్యాపారులపై 12 కేసులు నమోదు. చికెన్ దుకాణాలపై 6 కేసులు, వెజిటేబుల్ దుకాణాలపై 3 కేసులు, ఫిష్ దుకాణాలపై 2 కేసులు, కిరాణా దుకాణంపై ఒక కేసు, ముద్రలు లేని కాటాలకు పెనాల్టీలుఎలక్ట్రానిక్ వేయింగ్ మెషీన్ స్వాధీనం, ధృవీకరించిన కాటాలు, వేయింగ్ మెషీన్లనే వినియోగించాలని అధికారుల సూచన.

# నందిగామలో ఆర్ఎస్ఎస్ శాఖ ప్రారంభం

- యువత,చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలి
- సర్పంచ్ కొమ్ము కృష్ణ పిలుపు,భాజపా నాయకులు దేపల్లి అశోక్ గౌడ్
- శారీరక దారుఢ్యం,దేశభక్తి,నాయకత్వ లక్షణాలే లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ శాఖ ప్రారంభం
- అల్పకాలిక విస్తారక్,సంఘ్ నిర్వాహకులు రాఘవులు



నందిగామ:సెప్టెంబర్ 27(విజన్ ఆంధ్ర న్యూస్): యువతను శారీరకంగా,మానసికంగా బలోపేతం చేయడానికి ఆర్ఎస్ఎస్ శాఖలను యువత, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని,స్థానిక సర్పంచ్ కొమ్ము కృష్ణ,భాజపా నాయకులు దేపల్లి అశోక్ గౌడ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఆదివారం షాద్‌నగర్ గ్రామీణ అల్పకాలిక విస్తారక్,సంఘ్ నిర్వాహకులు రాఘవులు ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ మండల శాఖను ప్రారంభించిన కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కొమ్ము కృష్ణ, భాజపా నాయకులు దేపల్లి అశోక్ గౌడ్ లు ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు.ఈ శాఖలో చిన్నారులు,యువకులు, స్వయంసేవకులు,పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా వ్యాయామలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో శారీరక దారుఢ్యంతో పాటు దేశభక్తి,నాయకత్వ లక్షణాలు,లక్ష్యంగా,నైతిక విలువలను పెంపొందించడంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) కార్యకలాపాలు దోహదపడతాయని అన్నారు.గ్రామీణ ప్రాంత యువతను శారీరకంగా,మానసికంగా బలోపేతం చేయడానికి ఆర్ఎస్ఎస్ శాఖలు వేదికగా నిలుస్తాయని అన్నారు.చిన్నారులు,యువకులు శాఖ కార్యకలాపాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు...అల్పకాలిక విస్తారక్,సంఘ్ నిర్వాహకులు రాఘవులు మాట్లాడుతూ యువతలో శారీరక దారుఢ్యంతో పాటు దేశభక్తి,నాయకత్వ లక్షణాలు,లక్ష్యంగా నైతిక విలువలను పెంపొందించడంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) కార్యకలాపాలు దోహదపడతాయని,ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రతి గ్రామంలో శాఖలను పునరుద్ధరించే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఆర్ఎస్ఎస్‌ను 1925 సెప్టెంబర్ 27న మహారాష్ట్ర లోని నాగ్‌పూర్‌లో డాక్టర్ కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ స్థాపించారని రాఘవులు తెలిపారు. హిందూ సమాజాన్ని ఏకం చేయడం,దేశభక్తి, క్రమశిక్షణ,నైతిక విలువలను పెంపొందించడం సంఘం ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. నందిగామలో ప్రారంభమైన శాఖ ద్వారా యువత సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రతిరోజూ ఉదయం లేదా సాయంత్రం నిర్వహించే శాఖలో వ్యాయామాలు, యోగాసనాలు,సూర్య నమస్కారాలు,సమూహ క్రీడలు నిర్వహించనున్నట్లు చెప్పారు.దేశభక్తి గీతాలు, సుభాషితాలు,సంస్కృత శ్లోకాల పఠనంతో పాటు దేశభక్తుల చరిత్ర,ధార్మిక అంశాలు,జాతీయ అంశాలు,సమకాలీన పరిణామాలపై చర్చలు,అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. యువత,చిన్నారులు క్రమం తప్పకుండా శాఖకు హాజరై ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు పాశం వెంకటేష్ గౌడ్,బొర్ర ఆంజనేయులు,బొర్ర ప్రవీణ్ రెడ్డి,సార రవికుమార్ గౌడ్,చించెట్టి శివకుమార్ గౌడ్,అగ్గి సురేష్ గౌడ్, అగ్గి ప్రవీణ్ గౌడ్,తోపాటు స్థానిక స్వయంసేవకులు,పెద్దలు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడ్డ ప్రతీ ఒక్కరికి అండగా ఉంటా

- ప్రతి కార్యకర్త పని, కష్టం, బాధ నాకు బాగా తెలుసు
- కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



తాండూరు సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర) పార్టీ కోసం కష్టపడ్డ ప్రతీ ఒక్కరికి అండగా ఉంటానని,ప్రతి కార్యకర్త పని, కష్టం, బాధ నాకు బాగా తెలుసునని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు.అదివారం పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమించిన అన్ని గ్రామాల అధ్యక్షులకు శు భాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ముందుగా సమావేశానికి వచ్చిన నాయకులకు, కార్యకర్తలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఒక పార్టీకి నాయకులు ఎంత ముఖ్యమో, ఆ పార్టీకి కార్యకర్తలు అంతకంటే ముఖ్యమైన బలం నాయకులు పార్టీకి దిశానిర్దేశం చేస్తారు. కానీ ఆ దిశను ప్రజల్లోకి తీసుకెళ్లేది కార్యకర్తలేనని, కార్యకర్తలు పదవితో సంబంధం లేకుండా ప్రజలతో మంచి సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని, పదవిలో ఉన్న వారికంటే ప్రజల్లో మీకు ఎక్కువ ఆదరణ ఉంటుందని తెలిపారు.ప్రతి కార్యకర్త పని, కష్టం, బాధ నాకు బాగా తెలుసు. అందుకే మీ అందరినీ కలవాలని ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతీ ఒక్కరికి అండగా ఉంటానని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి చేరేలా కార్యకర్తలు పని చేయాలని అన్నారు.గ్రామాల్లో ప్రజల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలని అన్నారు.రాబోయే రోజుల్లో మనం గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ బూత్ లో మన కార్యకర్తలు చురుకుగా సమన్వయంతో పనిచేయాలని అన్నారు.గత పాలకులు ఎక్కువ అబద్ధాలు చెప్పారని అన్నారు. మనం వాళ్ళలాగా చెప్పలేదు, చేసి చూయి స్తున్నామనారు.మన ప్రభుత్వం వచ్చాక రేషన్ కార్డులు, పెన్షన్ లు, ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చాం. రైతు ఋణమాఫీ చేశామని చెప్పారు.ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం, పాఠశాలను బాగు చేసుకున్నారు. నియోజకవర్గంలో అన్ని రోడ్లు బాగు చేస్తున్నామన్నారు.ఒక సంవత్సరంలోపు పూర్తవుతాయని అన్నారు.గత పాలకులు కోట్పలి ప్రాజెక్ట్ ను 30 ఏళ్లలో ఎవ్వరు పట్టించుకోలేదు. నేను గెలిచాక దాదాపు 90 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. త్వరలో పూర్తవుతాయని అన్నారు.ప్రతి గ్రామంలో స్కూల్ కాంపౌండ్ వాల్స్, గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు చేశాం. పనులు జరుగుతున్నాయని తెలిపారు.తాండూరులో ఎటిసి సెంటర్, యాలాల్ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్, బషీరాబాద్ లో జూనియర్ కళాశాల మంజూరు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు దారసింగ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 10 సంవత్సరాలుగా పోరాడిన ప్రజలకు న్యాయం చేయండి

(మొదటి పేజీ తరువాయి..)



రోజులుగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఆక్రమించుకొని ఉంటున్న లబ్ధిదారులను అధికారులు కలిసి అర్హులైన వారిని గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరారు. ఆరు నెలల క్రితం ఉన్నతాధికారులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని లేదంటే ప్రజలకు అధికారుల మాటమీద నమ్మకం కోల్పోతారని అన్నారు. హడావుడిగా లక్కీ డ్రా తీసి కొంతమందికి ఇవ్వడం వలన ప్రభుత్వమే పేదల మధ్య ఘర్షణ వాతావరణం సృష్టిస్తుందని ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. ఇప్పటికైనా పోరాటంలో ఉన్న పేదలను పరిగణలోకి తీసుకొని సమస్య పరిష్కారానికి అధికారులు ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని లేదంటే ఎంతటి పోరాటానికైనా పేదలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ప్రజలకు జరుగుతున్న ఈ అన్యాయంపై రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థలు స్పందించాలని ముఖ్యంగా ప్రజల ఓట్లతో గెలిసిన కార్పొరేటర్లు న్యాయం వైపు నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు సత్యవాణి, ఎస్ కే నిరంజన్, కమిటీ సభ్యులు బి కాంతి, సులోచన, బి మాధవి, వింజరాములు తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని మండలంలో ఉపముఖ్యమంత్రి భట్టి సుడిగాలి పర్యటన

(మొదటి పేజీ తరువాయి..)



అండ్ బీ రోడ్డు నుంచి న్యూ మార్కెట్ మీదుగా మత్కేపల్లి పందిళ్లపల్లి వరకు రూ 4 కోట్ల 50 లక్షలతో చేపట్టనున్న పంచాయతీరాజ్ బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు నరసింహాపురం ఎస్సీ కాలనీలో రూ 18 లక్షలతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులు నాగులవంచ నుంచి రైల్వే కాలనీ ఆర్ అండ్ బీ రోడ్డు అండర్‌పాస్ వరకు రూ 5 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు కూడా శ్రీకారం చుట్టారు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని భట్టి విక్రమార్క తెలిపారు పర్యాటక ప్రాంతాల్లో సౌకర్యాలు పెంచడం ద్వారా సందర్శకులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు గత 34 నెలలుగా గ్రామీణ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు జరుగుతున్న పనులు నాణ్యతతో పూర్తయ్యేలా ప్రజాప్రతినిధులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చూడాలని అన్నారు సన్న బియ్యం ఉచిత పంపిణీ ఇందిరమ్మ ఇండ్లు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల గురించి వివరించారు మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని రెండో విడతలో మరో రెండున్నర లక్షల ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు మహిళల ఆర్థిక స్వావలంబన కోసం వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని ప్రతి సంవత్సరం రూ 20 వేల కోట్ల మేర రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులు సౌర విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాజీ ఎమ్మెల్యే కొండభాల కోటేశ్వరరావు మాజీ ఎమ్మెల్సీలు పోట్ల నాగేశ్వరరావు బాలసాని లక్ష్మీనారాయణ మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి ఆర్ అండ్ బీ ఎస్ఈ యుగంధర్ రావు సీపీఓ శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు పాల్గొన్నారు...

# ఘనంగా ముగిసిన వినాయక నవరాత్రి ఉత్సవాలు

- భక్తులతో కళకళలాడిన రామవరం వినాయక మండపం
- చివరి రోజు హోమం, అన్నప్రసాదానికి పోటెత్తిన భక్తులు
- కోలాటాలు, భక్తి గీతాలతో సందడిగా ముగిసిన ఉత్సవాలు





కొత్తగూడెం బ్యూరో సెప్టెంబర్ 27(విజన్ ఆంధ్ర) రామవరం పాత పోలీస్ స్టేషన్ వెనకాల నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాల చివరి రోజు దృశ్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో కొనసాగిన ఉత్సవాలు చివరి రోజు భక్తి, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి. చివరి రోజు ఉదయం నుంచే మండపం వద్ద భక్తుల సందడి ప్రారంభమైంది. ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాల కోసం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో మండపం పరిసరాలు కిటకిటలాడాయి.

**కోలాటాలతో కనువిందు చేసిన భక్తులు**

చివరి రోజు కార్యక్రమాల్లో భక్తుల కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు, యువత ఉత్సాహంగా కోలాటాలు ఆడుతూ స్వామివారి భక్తి గీతాలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. భక్తి గీతాలు మార్మోగుతుండగా కోలాటాల సందడితో మండపం పరిసరాలు ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిండిపోయాయి. ఒకవైపు స్వామివారికి ప్రత్యేక పూజలు, మరోవైపు భక్తుల కోలాటాలు, నృత్యాలతో చివరి రోజు కార్యక్రమాలు ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి. చిన్నారులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పండుగ వాతావరణం నెలకొంది. భక్తి గీతాలకు అనుగుణంగా భక్తులు ఉత్సాహంగా నృత్యాలు చేయడం, కోలాటాలు ఆడటం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. చివరి రోజు ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు ఆ దృశ్యాలను ఆసక్తిగా తిలకిస్తూ ఆనందించారు.

**హోమం, ప్రత్యేక పూజలతో ఆధ్యాత్మిక వాతావరణం**

ఉత్సవాల ముగింపు సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హోమంలో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక హారతులు సమర్పించారు.

**ప్రముఖుల హాజరు**

చివరి రోజు కార్యక్రమానికి కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్, 14వ డివిజన్ కార్పొరేటర్ సుధాకర్ రాజు, 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ, 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ దంపతులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**అన్నప్రసాదానికి భారీగా తరలివచ్చిన భక్తులు**

చివరి రోజు అన్నప్రసాద కార్యక్రమానికి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో కొనసాగిన వినాయక నవరాత్రి ఉత్సవాలు చివరి రోజు కోలాటాలు, భక్తి గీతాలు, నృత్యాలు, ప్రత్యేక పూజలు, హోమం, అన్నప్రసాద కార్యక్రమాలతో ఉత్సాహభరితంగా ముగిశాయి. ముఖ్యంగా చివరి రోజు భక్తులు కలసికట్టుగా కోలాటాలు ఆడుతూ, భక్తి గీతాలకు నృత్యాలు చేస్తూ స్వామివారిపై తమ భక్తిని చాటుకున్న దృశ్యాలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తుల సహకారం, దాతల ప్రోత్సాహం, నిర్వాహకులు, యువత సమిష్టి కృషితో ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయని నిర్వాహకులు తెలిపారు.

# దుకాణములు సంస్థలు చట్టాన్ని మోడీ సర్కారు బలహీనం చేసింది

### - మల్లూరు చంద్రశేఖర్(గుమస్తాల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి)

సత్తుపల్లి,,సెప్టెంబర్27(విజన్ ఆంధ్ర) దేశంలో దుకాణములు మరియు సంస్థల చట్టంను మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్లు తెచ్చి బలహీన పరిచి కార్పొరేట్ మాల్స్ యాజమాన్యాలకు అనుకూలంగా మార్చి దుకాణములలో పని చేసే గుమస్తాలకు ద్రోహం చేస్తుందని ఖమ్మంజిల్లా గుమస్తాల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సత్తుపల్లి పట్టణంలోని రావి వీర వెంకయ్య భవనంలో జరిగిన పట్టణ గుమస్తాల సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో అతిథిగా పాల్గొన్న మల్లూరు మాట్లాడుతూ 08 గంటల పని కాస్తా 12 గంటలకు పెరిగిందని,శ్రమకు తగిన ఫలితం లేదని,పండుగ,జాతీయ,క్యాజువల్ సెలవులు లేవని ,ఆదివారాలు కూడా సెలవులు లేవని,కార్మికాధికారులు దుకాణాలకు,సంస్థలకు వెళ్ళి తనిఖీలు చేసి కార్మికుల బాగోగులు గూర్చి అడిగే హక్కు పోయిందని అన్నారు. దుకాణముల కార్మిక లైసెన్స్ లు రెన్యువల్ లు కూడా మందకొడిగా సాగుతున్నాయని, ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్నాయని దీంతో షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం గుమస్తాల కుమార్తెల,మహిళా గుమస్తాల వివాహాల సమయంలో,ప్రసూతి సమయంలో,వారి పిల్లల చదువులకు ఇచ్చే స్కాలర్ షిప్స్ సమయంలో నష్టం జరుగుతుందని దుకాణాల లైసెన్సులు రెన్యువల్ లేవనే సాకుతో కొన్ని దరఖాస్తులు కార్మికాధికారులు తిరస్కరిస్తున్నారని మరి కొన్ని దుకాణములు లైసెన్స్ లు తీసుకున్నప్పుడు కానీ రెన్యువల్ సమయంలో కానీ గుమస్తాల సంఖ్య జీరో చూపిస్తున్నారని దీంతో అక్కడ పని చేసే గుమస్తాలకు బెనిఫిట్స్ రావడం లేదని,మరికొందరు గుమస్తాల సంఖ్య చూపిస్తూ వారి పేరుతో కట్టాల్సిన వెల్ఫేర్ ఫండ్ జమ చేయడం లేదని దీంతో కూడా తీవ్ర నష్టం జరుగుతుందని ఈ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టి కార్మికాధికారులు ద్వారా పర్యవేక్షణ చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం పాల్గొన్న సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ గుమస్తాలు తమ హక్కుల సాధన కోసం చేసే పోరాటాలకు సీఐటీయూ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అర్హులైన షాపు గుమస్తాలకు ఇండ్లు, ఇండ్లస్థలాలు,రేషన్ కార్డులు మంజూరు చేయాలని,భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో: పట్టణ గుమస్తాల సంఘం అధ్యక్షులు అల్లంశెట్టి రాంబాబు,ఓలేటి రమాదేవి,జాన్ బీ తదితరులు పాల్గొన్నారు.



# రైతులు తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### - సెప్టెంబర్ 30లోగా నమోదు పూర్తి చేసుకోవాలని సురేష్ బాబు సూచన



శంకర్‌పల్లి: సెప్టెంబర్ 27: (విజన్ ఆంధ్ర): చేవెళ్ల డివిజన్ పరిధిలోని రైతులందరూ ఈనెల 30వ తేదీలోగా రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని చేవెళ్ల డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సురేష్ బాబు సూచించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ పథకాల ప్రయోజనాలు పొందేందుకు రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. రైతు రిజిస్ట్రేషన్ , ద్వారా ఎరువుల బుకింగ్, పీఎం కిసాన్ పథకం, వ్యవసాయ విత్తనాల పంపిణీ, వ్యవసాయ పరికరాల వంటి పథకాలతో పాటు ఇతర ప్రభుత్వ వ్యవసాయ పథకాలకు అర్హత పొందే అవకాశం ఉంటుందని వివరించారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కు అనుసంధానమైన మొబైల్ నంబర్ సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని లేదా మీ సేవ కేంద్రాల్లో రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సురేష్ బాబు సూచించారు. రైతులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా తక్షణమే నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు.

# బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద పేదలకు అన్నదానం

### - రెడీ టూ సర్వ్ ఫౌండేషన్, అమ్మ హెల్పింగ్ హాండ్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో



హైదరాబాద్ సిటీ బ్యూరో, సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర): బంజారాహిల్స్‌లో ఉన్న బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద రెడీ టూ సర్వ్ ఫౌండేషన్, అమ్మ హెల్పింగ్ హాండ్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆస్పత్రి వద్ద చికిత్స కోసం వచ్చిన పేద రోగులు, వారి కుటుంబ సభ్యులు, అవసరమైన వారికి సుమారు 300 మందికి ఉచితంగా భోజనం పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో పలువురు స్వచ్ఛందంగా వాలంటీర్లుగా పాల్గొని, స్వయంగా ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు స్వచ్ఛందంగా సేవలందిస్తూ వందలాది మందికి ఆహారం అందించారు. సమాజంలో ఆకలితో బాధపడుతున్న వారికి అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. పేద ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించనున్నట్లు వెల్లడించారు. ఆస్పత్రుల వద్ద చికిత్స కోసం నిరీక్షించే పేద రోగులు, వారి కుటుంబ సభ్యులకు ఈ అన్నదానం ఎంతో ఉపయోగకరంగా మారిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. 'రెడీ టూ సర్వ్' ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు పెద్ది శంకర్ మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనుకునే దాతలు, స్వచ్ఛంద సేవకులు తమను సంప్రదించాలని కోరారు. సమాజ సేవలో మరింత మంది భాగస్వాములు కావడం ద్వారా అవసరమైన వారికి మరింత విస్తృతంగా సహాయం అందించగలమని ఆయన పేర్కొన్నారు.

# పిగ్లిపూర్ హనుమాన్ యూత్ క్లబ్ మహాగణపతి లడ్డు రూ.1.62 లక్షలు



రంగారెడ్డి/అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర): రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పిగ్లిపూర్ గ్రామంలో హనుమాన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ గణేశుడి నిమజ్జనం కార్యక్రమంలో లడ్డూ వేలం పాటను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిమజ్జనం కార్యక్రమంలో నిర్వహించిన ఉత్సాహభరితమైన లడ్డూ వేలం పాటలో రూ. 1,63,001/లకు బండెల శేఖర్ లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా హనుమాన్ యూత్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ.. శ్రీ గణేశుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. లడ్డూ వేలం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# వరంగల్ ఎయిర్ పోర్ట్ కు దొడ్డి కొమురయ్య కురుమ పేరు పెట్టాలి

## - కుంట్లూరు కురుమ సంఘం ఏకగ్రీవ తీర్మానం

రంగారెడ్డి/అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర): తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్యకురుమ పోరాటపటిమా చరిత్ర పుటల్లో సువర్ణ అక్షరాలతో లిఖించబడి ఉందని, అందుకు తగ్గట్టుగానే వరంగల్ లో నూతనంగా ఏర్పాటు చేయనున్నటువంటి వరంగల్ ఎయిర్ పోర్ట్ కు దొడ్డి కొమరయ్యకురుమ పేరు పెట్టాలని కుంట్లూరు కురుమ సంఘం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ మేరకు కుంట్లూరు గ్రామంలోని శ్రీశ్రీశ్రీ కమరాతి బీరప్పస్వామి దేవాలయం వద్ద ఆదివారం మరుబోణం, స్వామివారి ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని కుంట్లూర్ కురుమ సంఘం పెద్దల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కురుమ బాంధవులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కురుమ సంఘం పెద్దలు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల




బానిస సంకెళ్ల విముక్తికై పోరాటం చేసి తన ప్రాణాన్ని సైతం అర్పించినటువంటి, చరిత్ర పుటల్లో సువర్ణ అక్షరాలతో లిక్కించబడినటువంటి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్యకురుమ పోరాటాన్ని ప్రభుత్వం గుర్తించి వరంగల్ లో నూతనంగా నిర్మించబోయే ఎయిర్ పోర్ట్ కు దొడ్డి కొమురయ్యకురుమ పేరు పెట్టాలి వారు ప్రభుత్వానికి విన్నవించారు. ఈ అంశ పై గతంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ పాలకులు ఇచ్చినటువంటి హామీని అమలుపరచాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కుంట్లూర్ గ్రామ కురుమ సంఘం పెద్దకురుమ దడిగ కొమురయ్య కురుమ, శేలోజీ కంకల సత్తయ్యకురుమ, అధ్యక్షులుగా నీళ్ల జంగయ్య కురుమ, ప్రధాన కార్యదర్శిగా పల్లె మల్లేశం కురుమ, కోశాధికారిగా కోదూరి అశోక్ కురుమ, ఉపాధ్యక్షులుగా రావుల నరసింహ కురుమ, అచ్చిన శీను కురుమ, కమిటీ సభ్యులు గుత్తి రమేష్ కురుమ, బండ శంకరయ్య కురుమ, కార్యదర్శులు నర్రి శ్రీశైలం కురుమ, కొత్తకుర్మ మల్లేష్ కురుమ, కొండే ప్రదీప్ కురుమ, బర్ల లింగస్వామి కురుమ, సహాయ కార్యదర్శులు పాలంచి రాజు కురుమ, మీస బాలరాజు కురుమ, మంగ కృష్ణ కురుమ, మంగ నరసింహ కురుమ, గౌరవ సలహాదారుగా కప్పే రమేష్ కురుమ, అదే మల్లేష్ కురుమ, జమ్ము వీరభద్రం కురుమ, కమిటీ సభ్యులు జమ్ము యాదయ్య కురుమ, అరిగే లింగస్వామి కురుమ, ఒగ్గు అయోధ్య కురుమ, కుండే బిక్షపతి కురుమ, నర్రి శ్రీశైలం కురుమ, కురుమ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# 2బీ బార్ల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం



చేవెళ్ల, సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కొత్తగా 2బీ బార్ల ఏర్పాటుకు ముందస్తు అనుమతి కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్)తో పాటు ఇతర మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 41 బార్లకు నోటిఫికేషన్ జారీ చేశారు. ఇందులో చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో ఒకటి, మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో రెండు బార్లు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఎక్సైజ్ నిబంధనలు - 2005 ప్రకారం ఆసక్తి ఉన్న వారు నిర్ణీత నమూనాలో దరఖాస్తులు సమర్పించాలని, ప్రతి దరఖాస్తుకు రూ.లక్ష రుసుము చెల్లించాల్సి ఉండగా, ఈ రుసుము తిరిగి చెల్లించబడదని అధికారులు తెలిపారు. దరఖాస్తులను కార్యాలయ పని దినాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరిస్తారు. దరఖాస్తుల సమర్పణకు అక్టోబర్ 12 సాయంత్రం 5 గంటల వరకు గడువు విధించారు. అర్హులైన దరఖాస్తుదారుల ఎంపికను అక్టోబర్ 16న ఉదయం 11 గంటలకు లాటరీ పద్ధతిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తులను జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి, ఫ్యూచర్ సిటీ కార్యాలయంలో సమర్పించవచ్చు. అలాగే రంగారెడ్డి డివిజన్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం, నాంపల్లిలోని అబ్కారీ భవన్‌లో ఉన్న కమిషనర్ కార్యాలయంలోనూ దరఖాస్తులు స్వీకరిస్తారు. దరఖాస్తుదారులు నోటిఫికేషన్‌లో పేర్కొన్న అర్హతలు, నిబంధనలు, అవసరమైన పత్రాలను పరిశీలించి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. మరిన్ని వివరాల కోసం తెలంగాణ ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారిక వెబ్‌సైట్‌ను పరిశీలించాలని చేవెళ్ల ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



ఎల్బీనగర్, సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర): స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణ వాది, నిబద్ధత గల రాజకీయ వేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వివిధ రంగాల ప్రముఖులు ఎల్బీనగర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఇంట లెక్చ్యువల్ ఫోరమ్ అధ్యక్షులు, మాజీ ఐఏఎస్ చిరంజీవులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ వీరమళ్ళ రామ్ నరసింహగౌడ్, తెలంగాణ ఉద్యమకారులు,వివిధ కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# శ్రావణమాసం భజన సమాప్తి పల్లకి సేవలో పాల్గొన్న కంచర్ల విజయలక్ష్మి



తాండూరు సెప్టెంబర్ 26 (విజన్ ఆంధ్ర) తాండూరు పట్టణంలోని కన్నె పాఠశాల హనుమాన్ దేవాలయం లో శ్రావణమాసం భజన సమాప్తి, పల్లకి సేవలో కార్యక్రమంలో కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆలయంలో ఆంజనేయ స్వామికి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులందరితో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ లింగదల్లి రవికుమార్, జైశ్రీరామ్ అశోక్, విజయలక్ష్మిని శాలువాతో ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మందిర్ భజన మండలి సభ్యులు, జైశ్రీరామ్ అశోక్, ఫౌండేషన్ సభ్యులు అక్బర్ బాబా, అనిల్ కుమార్, అంబరీష్, తదితరులు పాల్గొన్నారు.

# దామస్తాపూర్ లో చీకట్లు.. కరెంటు కష్టాలు!

- త్రీఫేస్ విద్యుత్ సరఫరా లేక అవస్థలు
- రాత్రివేళల్లో గంటల తరబడి విద్యుత్ అంతరాయం
- తాగునీటికి తీవ్ర ఇబ్బందులు.. అధికారులపై గ్రామస్తుల ఆగ్రహం
- స్పందించకపోతే ఏఈ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరిక



మర్పల్లి, సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని దామస్తాపూర్ గ్రామం విద్యుత్ అంతరాయాలతో అంధ కారంలో మగ్గుతోంది. త్రీఫేస్ విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో రాత్రివేళల్లో తరచూ కరెంటు పోతూ గంటల తరబడి విద్యుత్ లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు రాత్రివేళల్లో విద్యుత్ లేక అవస్థలు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్రీఫేస్ కరెంటు అందుబాటులో లేకపోవడంతో తాగునీటి సరఫరాకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు. విద్యుత్ ఆధారంగా నడిచే నీటి మోటార్లు పనిచేయకపోవడంతో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యపై పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి విన్నవించినప్పటికీ సరైన పరిష్కారం చూపకుండా వివిధ కారణాలు చెబుతూ దాటవేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా సమస్యను పలుమార్లు ప్రజా వాణిలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది స్పందించి దామసాపూర్‌లో త్రీఫేస్ విద్యుత్ సరఫరాను సక్రమంగా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నాకు దిగుతామని గ్రామస్తులు హెచ్చరించారు.

# తాండూరులో మన్ కీ బాత్ 138వ ఎపిసోడ్ వీక్షణ

## - వీక్షించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు రమేష్ కుమార్, నేతలు.



తాండూరు సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర) తాండూరు పట్టణంలో జిల్లా మన్ కీ బాత్ కన్వీనర్ బంటారం భద్రేశ్వర్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన 'మన్ కీ బాత్' 138వ ఎపిసోడ్‌ను బీజేపీ నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. ఈ సందర్భంగా తొలిసారిగా తన నివాసానికి విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు యు. రమేష్ కుమార్‌ను బంటారం భద్రేశ్వర్ ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరించారు. అనంతరం మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ప్రధాని మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని నాయకులు శ్రద్ధగా వీక్షించారు. దేశాభివృద్ధి, ప్రజా భాగస్వామ్యం, సామాజిక అంశాలపై ప్రధాని సందేశాలను ఈ సందర్భంగా నాయకులు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్త, బీఎస్ఎన్ఎల్ డైరెక్టర్ గాజుల శాంత్ కుమార్, జిల్లా కో-కన్వీనర్ కృష్ణ ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం, సీనియర్ నాయకుడు పటేల్ విజయ్ కుమార్, ఎస్ఐఆర్ అసెంబ్లీ కన్వీనర్ బండారి శ్రీకాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి మంతటి రాజు, ఉపాధ్యక్షులు దోమ కృష్ణ, కోట్ల నరేందర్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

విజన్ ఆంధ్ర
సోమవారం 28 సెప్టెంబర్ 2026

# రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో ఆర్యభట్ట పాఠశాల విద్యార్థుల ప్రతిభ




శంకర్‌పల్లి: సెప్టెంబర్ 27: (విజన్ ఆంధ్ర): శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సిటిజన్ ప్యాలెస్‌లో ఆదివారం జరిగిన 14వ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ -- ఎస్‌కేఐ సుమన్ కప్ 2026లో ఆర్యభట్ట పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభావంతులైన యువ కరాటే విద్యార్థులు కరాటే మాస్టర్ బి. మహేష్ నిపుణులైన మార్గదర్శకత్వంలో కటా, కుమిటే ఈవెంట్లలో పాల్గొన్నారు. విద్యార్థులు అద్భుతమైన నైపుణ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం మరియు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి, కటా కుమిటే విభాగాలలో స్వర్ణ, రజత, కాంస్య పతకాలను గెలుచుకున్నారు. ఈ ఛాంపియన్‌షిప్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రాండ్ మాస్టర్ డాక్టర్ సుమన్ తల్వార్, తన ఉనికి ప్రోత్సాహకరమైన మాటలతో యువ కరాటే క్రీడాకారులను వారి క్రీడా ప్రయాణంలో శ్రేష్ఠత, క్రమశిక్షణ అంకితభావం కోసం కృషి చేయడానికి ప్రేరేపించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి. రవీందర్ విద్యార్థుల విజయాలను అభినందించి, పిల్లల సంపూర్ణ అభివృద్ధిలో శారీరక విద్య, ఫిట్‌నెస్, క్రమశిక్షణ మరియు క్రీడల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, వారి అమూల్యమైన మద్దతు మరియు ప్రోత్సాహానికి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.



# నందిగామలో మహిళ దారుణ హత్య

- నందిగామ మండల కేంద్రంలో జేఎస్ఆర్ వెంచర్ లో ఘటన
- షాద్ నగర్ లో 22 న అదృశ్యం,నందిగామలో మృతదేహం లభ్యం
- మృతదేహాన్ని పరిశీలించిన షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ,సిఐ వీరబాబు
- చిన్న ఎర్కిచర్ల గ్రామానికి చెందిన మహిళగా గుర్తింపు



నందిగామ:సెప్టెంబర్ 27(విజన్ ఆంధ్ర న్యూస్); మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన నందిగామ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియజకవర్గం నందిగామ మండల కేంద్రంలోని జేఎస్ఆర్ వెంచర్ లో మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గ్ మండల పరిధిలోని చిన్న ఎర్కిచర్ల గ్రామానికి చెందిన కుమ్మరి మంగమ్మ భర్త తిరుపతయ్య గత కొంత కాలంగా షాద్ నగర్ పట్టణంలో నివాసముంటు మంగమ్మ పట్టణంలోని పరిగి రోడ్డులో గల లెన్స్ కార్ట్(కంటి అద్దాల షాపు)లో విధులు నిర్వహిస్తుందని,ఈ నేల 22 వ తేదీన లెన్స్ కార్ట్ కు విధులకు వెళ్తున్నానని కుటుంబ సభ్యులకు చెప్పి వెళ్లిందని,సాయంత్రం ఇంటికి తిరిగి రాలేదని,ఆందోళనతో బంధువుల ఇళ్లల్లో వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో 23 వ తేదీన షాద్ నగర్ పోలీసులను ఆశ్రయించి,కంప్లైంట్ ఇచ్చారని పేర్కొన్నారు.షాద్ నగర్ పోలీసులు cr,no-838/2026 గా మిస్సింగ్ కేసు నమోదు చేశారని తెలిపారు.అనంతరం ఆదివారం ఉదయం జేఎస్ఆర్ వెంచర్ లో గుర్తు తెలియని మహిళ మృతదేహం ఉన్నట్లు సమాచారం రావడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని,వివరాలను షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ కు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాన్ని ఏసీపీ హుటాహుటిన చేరుకొని మృతదేహాని పరిశీలించారు.మంగమ్మ మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి మంగమ్మ మృతి మిస్టరీని ఛేదించేందుకు క్లూస్ టిమ్స్ తో ప్రాథమిక దర్యాప్తు చేపట్టామని,మంగమ్మ కుమారుడు పవన్ ఫిర్యాదుతో ఆమె మృతికి గల కారణాలపై తదితర అంశాలపై మంగమ్మ మృతదేహం పోస్ట్ మార్టం అనంతరం ముమ్మరంగా దర్యాప్తు చేపాటనున్నట్లు తెలిపారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పూర్తి కానీ రోడ్లు

- రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం
- ప్రమాదలకు గురవుతున్న వాహనదారులు
- నందిగామ - వీర్లపల్లి రోడ్డులో తరచూ ప్రమాదాలు జరుగుతున్నయంటూ ప్రజల ఆరోపణ
- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు
- కాంట్రాక్టర్ పై నందిగామ పోలీస్ స్టేషన్ లో గ్రామస్తుల ఫిర్యాదు







నందిగామ:సెప్టెంబర్ 27(విజన్ ఆంధ్ర న్యూస్); షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిధిలోని చంద్రయాన్ గూడ - వీర్లపల్లి గ్రామాల మధ్యలో నిర్మిస్తున్న రోడ్డును కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో మధ్యంతరంగా నిలిపివేసిన సందర్భంగా వచ్చిపోయే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.గత కొద్దీ రోజుల క్రితం ఓ వాహనదారుడు ఈ రోడ్డుపై వెళుతున్న క్రమంలో ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడున్నారని, దానికి ఆ భాధితుడికి సుమారు 9 లక్షల రూపాయలు ఖర్చు అయ్యాయని,ఒకవేళ ప్రాణాలు కొల్పేతే దానికి భాద్యత ఎవరిదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.అదేవిధంగా శనివారం రాత్రి ఇదే రోడ్డులో 22 ఏళ్ల సాయి చరణ్ (తండ్రి షాబాద్ చెన్నయ్య)అనే యువకుడు రోడ్డు నిర్మాణంలో భాగంగా తవ్విన గుంతలో పడి తీవ్రంగా గాయపడ్డాడని,అతన్ని శంషాబాద్ లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నడని,ఈదేవిదంగా ఇలాంటి ప్రమాదాలకు ఎంతోమంది వాహనదారులు గురైన సందర్భాలు ఉన్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాంట్రాక్టర్ రోడ్డు విషయంలో ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నాడో తెలియడం లేదని,మనుషుల ప్రాణాలు పోయే వరకు చూస్తారా అంటూ ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా గ్రామాల్లో ఏదైనా ప్రమాదం జరిగితే,అత్యవసర పరిస్థితి ఏర్పడితే అంబులెన్సు గాని,ఇతర వాహనాలు వచ్చేందుకు సరైన రోడ్డు మార్గం లేక అవస్థలు పడుతున్నమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ రోడ్డుపై దృష్టి సారించి త్వరగా రోడ్డు పనులు పూర్తి అయ్యేటట్టు చూడాలని కోరుతున్నారు.

# నందిగామలో ఉల్లాస్ 'అమ్మకు అక్షరమాల' పరీక్ష

- 80 ఏళ్ల వయసులో పరీక్ష రాసిన శివమ్మ
- శివమ్మను అభినందించిన రంగారెడ్డి జిల్లా వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ అనిత



నందిగామ:సెప్టెంబర్ 27(విజన్ ఆంధ్ర న్యూస్); తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రెండో విడతలో నిరక్షరాస్య మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు నిర్వహిస్తున్న ఉల్లాస్ 'అమ్మకు అక్షరమాల' పరీక్ష ఆదివారం నందిగామ మండల కేంద్రంలో నిర్వహించారు.మండల పరిధిలో ఏర్పాటు చేసిన 26 పరీక్షా కేంద్రాల్లో మహిళలు పరీక్షకు హాజరయ్యారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని రంగారెడ్డి జిల్లా వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ అనిత పరిశీలించారు.పరీక్ష రాస్తున్న మహిళలతో మాట్లాడి పరీక్ష నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా 80 ఏళ్ల వృద్ధురాలు శివమ్మ పరీక్ష రాస్తుండటాన్ని చూసి ఆమెను అభినందిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల ఏపీఎం భగవంతు,గ్రామ సంఘం అధ్యక్షురాలు మీనా,అనిత,కల్పన,మమత,వీవీఓలు శోభ, అమృత,రేణుకతో పాటు పరీక్షకు హాజరైన మహిళలు తదితరులు పాల్గొన్నారు.